కర్నూలు । నంద్యాల
వార్త
27 జూన్, 2024 గురువారం పేజీలు 4


## కుటుంబ సభ్యుల నడుమ రోడ్డు భవనాల శాఖమంత్రి బాధ్యతలు స్వీకరించిన బిసి



**నంద్యాల, జూన్ 26,ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రిగా బిసి జనార్ధనరెడ్డి బుదవారము కుటుంబసభ్యులతో కలసి బాధ్యతలు స్వీకరించారు. బిసి సతీమణి, ఇందిరమ్మ, సోదరులు బిసిరాజారెడ్డి, బిసి రామనదరెడ్డి కుమార్తెలతో కలిపి బిసి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిరు. బనగానపల్లెనియోజక వర్గం నుండి మూడవ సారి పోటీ చేసి బారీ విజయం 25566 ఓట్ల మెజార్టీతో విజయం సాదించారు. ఈ విజయం ప్రజలకే అంకితమని నాడే ప్రకటించారు. అయితే గతంలో కోవెలకుంట్ల, పాణ్యం బనగానపల్లె నుండి 1978 నుండి అయిన డాఖనాలు లేవు. అయితే కేవలము మూడవ సారి పోటీ విజయం సాదించిన బిసికి మంత్రి పదవి రావడముతో ఇటు బనగానపల్లె అటు కోవెలకుంట్ల ప్రజలు అనందోత్స వాలతో ఉన్నారు. ఇక బనగానపల్లె ప్రజలు రేనాటి గడ్డ(కోవెలకుంట్ల) ప్రజలు కన్న కళలు నిజము కానున్నాయి. మంత్రిగా బాధ్యతలు స్వీకరించి నేడు నియోజక వర్గంనకు రానున్నారు.

## సమగ్ర శిక్షా కార్యాలయంలో.. అవకతవకలు..!

- కంప్యూటర్ కొనుగోలులో మోసాలు
- రూ.1.50 లక్షల ల్యాబ్ ట్యాబ్ మాయం
- కార్యాలయంలో ఫైల్స్ తనిఖీల్లో వెల్లండి



**నంద్యాల విద్య, జూన్ 26, ప్రభాతవార్తః**
ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లా విద్యాశాఖలో రోజు రోజుకు పలు వింతపరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కర్నూలు సమగ్ర శిక్షా కార్యాలయంలో జిల్లా బిటిఎఫ్ అధ్యక్షులు సతీష్‌కుమార్ బుధవారం సమాచార హక్కు చట్టం మేరకు ఫైళ్ళ తనిఖీల్లో అనేకఅవకతవకలు ఏర్పడ్డాయని బిటిఎఫ్ అధ్యక్షులు కె సతీష్‌కుమార్ ఆరోపించారు. ఐఈఆర్పీల బదిలీ విషయంలో అధికారులు తప్పులకు పాల్పడ్డారని అల్ ఇన్ వన్ కంప్యూటర్లు 131 కొనుగోళ్ళ విషయంలో అవకతవకలు జరిగాయని ల్యాబ్‌ట్యాప్ అఫీసులో లేకుండాచేశారని వాటిని పరిశీలించడానికి సమాచార హక్కు చట్టం 2005 మేరకు ధరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఈమేరకు బుధవారం ఫైళ్ళను పరిశీలించామన్నారు. విశ్రాంత డిఈఓ రంగారెడ్డి పలు అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. అల్ ఇన్ వన్ 131 కంప్యూటర్ల కొనుగోలు విషయంలో కూడ అవకతవకలుజరిగినట్లు గుర్తించామన్నారు. అందులో 21 కంప్యూటర్లు ఉన్నాయని అనాటి ఏపీసి వేణుగోపాల్ తప్పుడు రిపోర్టు రాష్ట్ర ఎస్పిడికి పంపినట్లు పేర్కొన్నారు. ల్యాబ్‌ట్యాప్ కూడ మాయం అయిందని దీని వల్ల ప్రజాధనం వృదా అయిందని ఈ విషయంపై అధికారులు లోతైన దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా కార్యాలయంలో ఒక వాటర్ బాటిల్ రూ.300 పెట్టి కొనుగోలు చేశారని 10 బాటిళ్ళకు రూ.3 వేలు అయినట్లుగా బిల్లు కూడ పొందుపరచడం విశేషం. దీనిపై అధికారులు పూర్తిగా లోతుగా విచారణ చేయాలని ఆయన కోరుతున్నారు.



## అసైన్డ్ పట్టా భూముల్లో.. ఎర్రమట్టి అక్రమ తవ్వకాలు..!

**మండలంలోని నూతన పల్లె గ్రామ పొలిమేరలో సర్వేనంబర్ 200,180లలో ఎర్రమట్టి అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. ఎర్రమట్టి అక్రమ రవాణాను అరికట్టాల్సిన మైనింగ్,రెవెన్యూ శాఖ వారు నూతనపల్లె గ్రామపొలిమేరలో స.నం 200,180లలో మట్టి తవ్వకాలను చూస్తే ఈ మధ్యకాలంలో విడుదలైన కెజిఎఫ్ సినిమా ఉన్నట్లు ఉంది. మట్టి తవ్వకాల గనుల దగ్గరికి వెళితే అంత భారీ స్థాయిలో అక్రమార్కులు ఎర్రమట్టిని రవాణా చేసినట్లు ఆధారాలు కనిపిస్తున్నాయి.**





**కర్నూలు రూరల్,జూన్ 26,ప్రభాతవార్త :**
కర్నూలు నగరానికి నూతనపల్లె, పసుపల, గార్గేయపురం, దిగువపాడు, పి రుద్రవరం,దిన్నదేవరపాడు గ్రామాల పరిధిలోని జగన్నాథ గట్టు పరిసర ప్రాంతాల్లో కూడా ఎర్రమట్టి భూములు అధికంగా ఉండడం,ఈ ఎరరమట్టి భూములు అధిక శాతం ప్రభుత్వ భూములు లేదా అసైన్డ్ భూములు కలిగి ఉండి ఉండటం వలన కర్నూలు నగరంలో రియల్ ఎస్టేట్ వేసే వెంచర్లకు ఈ ఎర్రమట్టిని రవాణా చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతు న్నారు. కొంతమంది అక్రమార్కులు ఎర్రమట్టిని అక్రమ రవాణా చేస్తూ లక్షలు,కోట్లు సంపాదిస్తున్నారు. నూతనపల్లె గ్రామ సరిహద్దులో నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనులు జరుగు తుండడం వలన ఈ హైవే రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్న ఒక ప్రైవేటు నిర్మాణ సంస్థ వారు మరియు వారికి సంబంధించిన సబ్ కాంట్రాక్టర్లు,లోకల్ ఎర్రమట్టి అక్రమ రవాణా చేసే వారు అందరు కలిసికట్టుగా ఈ ఎర్రమట్టి అక్రమ రవాణాకు ఒకరికిఒకరు సహకరించు కుంటున్నారు. గార్గేయపురం, నూతనపల్లెలో చోటా,మోటా నాయకులు డి పట్టా కలిగిన రైతులను డి పట్టా లేకుండ కేవలం వారి ఆధీనంలో ఉన్న బీడు భూములు లేదా సాగు భూములను కూడా నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ సంస్థకు,ఎర్రమట్టి అక్రమ రవాణా చేసే వ్యాపారులకు మధ్యవర్తులుగా ఉండి భూమిని క్రయవిక్రయాలు చేయిస్తున్నారు. ఎర్రమట్టి అక్రమ రవాణాలో ఆరితేరి అక్రమంగా సంపాదించుకున్న వారు ఏకంగా డీ పట్టాల భూములు కలిగి ఉన్న రైతుల నుండి వారి భూములు కొనుగోలు చేసుకునే స్థాయికి ఎదిగారు. దీన్నిబట్టి చూస్తే ఎర్రమట్టి ఎర్ర బంగారంగా మారిందని అర్థం అవుతుంది. మైనింగ్ శాఖ వారు ఎర్రమట్టి తవ్వకంకు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం చేస్తున్న వేట్ సంస్థలకు నూతనపల్లె పొలిమేరలో ఉన్న డి పట్టా భూములలో ఎన్ని ఎకరములకు అనుమతులు ఇచ్చిందో..ఎన్ని క్యూబిక్ మీటర్ల మట్టిని తరలింపుకు వారు రాయల్టీ కట్టుకున్నారో..? కట్టిన రాయల్టీకి తవ్వి తీసిన మట్టికి లెక్క సరిపోయిందా లేదా అనేది అంతుచిక్కని లెక్కగా మిగిలిపోయింది. ఒకవేళ చట్ట ప్రకారం వారు మట్టికి రాయల్టీ కట్టి తవ్వకాలు జరుపుతున్నా ఇచ్చిన అనుమతులు కన్నా....

● వివరాలు 2లో

## రైతుబజార్‌ను అకస్మికంగా.. తనిఖీచేసిన జిల్లా ఇంచార్జీ కలెక్టరు

**కర్నూలు ,జూన్ 26, ప్రభాతవార్తః**
నగరంలోని సి క్యాంపు నందుగల రైతు బజార్‌ను జిల్లా ఇంచార్జీ కలెక్టరు నారపురెడ్డి మౌర్య అకస్మికంగా తనిఖీ చేశారు. రైతుబజార్‌లో రైతులు టమోట, ఉల్లి తదితర కూరగాయాలను ఇంచార్జి కలెక్టరు విక్రయదారులను అడిగి తెలుసుకున్నారు. రైతు బజార్‌లో ఏర్పాటుచేసిన ధరల పట్టిక ప్రకారం విక్రయిస్తున్నారా లేక అధిక ధరలకు విక్రయిస్తున్నారా? అని కూరగాయలు కొంటున్న ప్రజలను జిల్లా ఇంచార్జీ కలెక్టరు అడిగారు. రైతు బజార్‌లో కొంత మంది అమ్మకం దారులు పాడైన కూరగాయాలను ఎక్కడంటే అక్కడ పారవేడం చేత అపరిశుభ్రంగా ఉందని, అలా కాకుండా కూరగాయల విక్రయదారులు పాడైన కూరగాయాలను అక్కడే ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్‌లలో వేయాలన్నారు. అలా కాకుండా ఎక్కడంటే అక్కడ వేసినట్లయితే సిసి కెమెరాల ద్వారా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వారు రైతుబజార్‌లో అమ్మకాలు చేయకుండా లైసెన్స్ కూడ రద్దుచేయడం జరుగుతుందని ఇంచార్జీ కలెక్టరు హెచ్చరించారు. ఇంచార్జీ కలెక్టరు వెంట మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, రైతుబజార్‌ల ఎస్టేట్ అధికారులు తదితరులున్నారు.



## రక్షణ శాఖలో.. బదిలీలకు రంగం సిద్ధం?

- ఖాకీల్లో బదిలీల కలవరం..
- కీలక స్థానాల కోసం పార్టీ నేతల చుట్టూ..చక్కర్లు..
- జాబితాను సిద్ధం చేసిన టీడీపీ నేతలు..
- పోలీసుల్లో మొదలైన అలజడి..



**కోసిగి, జూన్ 26, ప్రభాతవార్త**
"జిల్లా పోలీసు శాఖలో బదిలీల కలవరం మొదలైంది..గత ప్రభుత్వంలోని నాయకులకు వెన్నుదన్నుగా నిలిచి టీడీపీ నేతలను ఇబ్బందులకు గురి చేసిన ఖాకీలపై వేటు పడనుంది..ఏఎస్పీ స్థాయి మొదలు కానిస్టేబుల్ వరకు బదిలీలు తప్పవని ప్రభుత్వం సంకేతాలు ఇచ్చింది.. ఈ మేరకు రక్షణ శాఖలో బదిలీల కసరత్తును ప్రారంభించింది.. దీంతో పోలీసు బాసులతో పాటు కిందిస్థాయి రక్షకభటులకు ఆందోళన మొదలైందని చెప్పవచ్చు..ఎక్కడ ఎవరిపై వేటు పడుతుందోనన్న చర్చ ఆ శాఖలో జోరుగా సాగుతోంది.. గతంలో వైసీపీ హయాంలో కొంతమంది పోలీసులు అతిగా ప్రవర్థించిన వారు ముఖ్యంగా తమ పరిధి దాటి ఇష్టానుసారంగా వ్యవహరించిన వారి జాబితాలను టీడీపీ నేతలు సిద్ధం చేసారు".. పోలీసు శాఖలో ప్రక్షాళన మొదలైంది..గత ప్రభుత్వంలో వైసీపీ నేతలతో అంటకాగిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకునేందుకుప్రభుత్వం సంకల్పించింది.. దీంతో రక్షణ శాఖలో బదిలీల కసరత్తుకు కార్యాచరణలోకి దిగింది..ఇందుకు సంబందించి జిల్లాలోనిసర్కిల్ వారీగా పోలీసు అధికారుల వివరాలను సేకరించింది.. ఎస్పీ స్థాయితో పాటు ఎఎస్పీ స్థాయి మొదలు కానిస్టేబుల్ వరకు పలువురిపై వేటు తప్పేలా లేదు..ఈ మేరకు జిల్లాలోని కొంతమంది డీఎస్పీ, సీఐ, ఎస్ఐలపై చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది..నూతన ఎంఎల్ఎలు ఇందుకు సంబందించి జాబితా సిద్ధం చేసినట్లు సమాచారం.. కాగా గతంలో వైసీపీ నేతల ఒత్తిడి అనేది సర్వసాధారణమే..అయితే నిజాయితీగా నిబద్ధతతో పనిచేసే అధికారులు ఒత్తిడి అధికమిస్తుంటారు.. ముఖ్యంగా గత ప్రభుత్వంలో జిల్లా పరిధిలోని చాలామంది ఇన్స్‌పెక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.. అంతేకాక వైసీపీ కార్యకర్తల్లా పనిచే సారని ప్రచారం కూడా సాగింది.. మరి ముఖ్యంగా ఎన్నికల సమ యంలో కొంతమంది పోలీసు అధికారుల తీరు వివాదస్పదంగా మారిందని అధిష్టానానికి నివేధిక అందింది.. అంతేకాక టీడీపీ నేతల నుంచి భారీగా ఫిర్యాదులు ప్రభుత్వా నికి అందాయి..దీంతో పోలీసు శాఖలో ప్రక్షాళన చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం..

**జాబితా సిద్ధం చేసిన టీడీపీ నేతలు?..**
జిల్లాలో వైసీపీకి అనుకూలంగా పని చేసిన పోలీసు అధికారుల జాబితాను టీడీపీ నేతలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.. ఇందులో కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఆత్మకూరు డివిజన్ల పరిధిలోని సీఐ, ఎస్ఐల పేర్లు ఎక్కువగా ఉన ్నట్లు సమాచారం..అదే విధంగా జిల్లాలోని ద్వితీయశ్రేణి బాసులపై కూడా బదిలీ వేటు పడుతున్నట్లు సమాచారం.. త్వరలోనే జిల్లా ఖాకీలల్లోబదిలీ వేటు పడే అవకాశం లేకపోలేదు.. ఇకపోతే తమకు అనుకూలంగా వ్యవహరించే పోలీసు అధికారుల పేర్ల జాబితాను కూడా తాజా ఎంఎల్ఏలు ప్రతిపాధిస్తు న్నట్లు విశ్వాసనీయంగా తెలు స్తోంది.. వారిని అనుకూలమైన ప్రాంతాల్లో నియమించుకోవాలని టీడీపీ నేతలు యోచిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఈ పరిణామాలతో జిల్లా పోలీసు యంత్రాంగంలో అలజడి మొదలైనట్లు తెలుస్తోంది.. దీంతో ఎవరిపై వేటు పడుతుందో అనే ఆందోళన కనిపిస్తోంది.. ఇప్పటికే కొంతమంది సీఐలు, ఎస్ఐలు ఆయా ఎంఎల్ఏలతో టచ్‌లో ఉన్నట్లు కూడా తెలుస్తోంది.. కోరుకున్న కీలక ప్రాంతాల్లో పోస్టింగ్ కోసం ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు ఆ శాఖలోనే చర్చించు కుంటున్నారు.. త్వరలో పోలీసు శాఖలో భారీగా బదిలీలు జరిగే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వం సంకేతాలు ఇచ్చింది.. ఏది ఏమైనా పోలీసు శాఖ ప్రక్షాళ నకు ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టిందని చెప్పక తప్పదు..

## గుణాత్మకమైన విద్యను విద్యార్ధులకు బోధించాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించండి
- రాష్ట్ర న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల విద్య, జూన్ 26, ప్రభాతవార్తః**
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు గుణాత్మకమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని రాష్ట్ర మైనార్టీ న్యాయశాఖమంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ బాలికల పాఠశాలలో స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమం జిల్లాకలెక్టరు డా.కె శ్రీనివాసులు అధ్యక్షత నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అదునీక వసతులతో కూడిన ఫర్నిచర్‌తో పాటు పాఠ్యపుస్తకాలు, స్టూ ్టండెంట్‌కిట్స్ పంపిణి చేస్తుందన్నారు. అదనపుతరగతి గదులు, వసతులు మెరుగుపరిచేందుకు కృషిచేస్తామన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థులను ప్రొత్స హించాలని సూచించారు. విద్యార్ధులకు అందించే ప్రభుత్వ భోజన పథకంలో మెను ప్రకారం ఆహార పదార్ధాలు సరఫరాలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని హెచ్ఎంలను అదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్నిపాఠశాలల్లో స్టూ ్టండెంట్ కిట్స్ పంపిణి కార్యక్రమం పండుగ వాతావణంలా నిర్వహించాలని హెచ్ఎంలను, ఎంఈఓలను కలెక్టరు అదేశించారు. విద్యాబోధనకు అవసరమై పాఠ్యపుస్తకాలు,నోట్‌పుస్తకాలు విద్యార్థులకు అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని సూచించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లావిద్యా శాఖాధికారి సుధాకర్‌రెడ్డి, ఆర్డీఓ మల్లిఖార్జునరెడ్డి, తహాశీల్దార్ చంద్రశేఖర్, ఏఎంఓ సెక్టోరియల్ అధికారిని పరాయణం లలితకుమారి, ఎంఈఓ బ్రహ్మం, హెచ్ఎం పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు పంపిణి చేయండి

- నకిలీ విత్తనాలను అరికట్టెందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి
- వ్యవసాయ అధికారులను అదేశించిన జిల్లా కలెక్టరు



**నంద్యాల, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధిః**
ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో వ్యవసాయ పనుల్లో రైతులు నిమగ్నమయ్యారని రైతులకుఅవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు పంపిణి చేసేందుకు ప్రతే ్యక కృషిచేయాలని జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు వ్యవసాయ అధికారులను అదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సెంటనరీ హాల్‌లో ఖరీఫ్ సీజన్ విత్తుకు సంబంధించి జేసి రాహుల్‌కుమార్‌రెడ్డితో వ్యవసాయ,వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులతో కలెక్టరుసుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ, మైక్రో ఇరిగేషన్, మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖ ఇరిగేషన్‌తదితర శాఖల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర నివేదికలను వివరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే అడఫా దడఫా వర్షాలు కురిసి జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే 76.7 శాతం అధిక వర్షపాతం నమోదైన నేపథ్యంలో ఖరీఫ్‌ప్రణాలిక సిద్దం చేసుకొని రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు రాయితీపై సరఫరా చేసేందుకు సిద్దంగా ఉండాలని వ్యవసాయ అధికారులను అదేశించారు. జూలై, ఆగష్టు మాసాల్లో సాగుచేసే రైతులకు నాణ్యమైన విత్తనాలు,రసాయనిక ఎరువులు క్రిమి సంహారకమందుల కొరత ఏర్పడకుండా ఇప్పటి నుండి ప్రణాళికలు సిద్దంచేసుకోవాలన్నారు. ఎరువుల దుకాణాల్లో విస్తృత తనిఖీలు జరిపి నకిలీ, బ్లాక్ మార్కెట్ విధానాన్ని అరికట్టెందుకు చర్యలు తీసుకోవాలని మండల అ గ్రికల్చర్ అధికారులను అదేశించారు. శ్రీశైలం డ్యాం, ఇతర రిజర్వాయర్‌లలో వున్న నీటి లభ్యతే వివరాలను ప్రతి 15 రోజులకు ఒకసారి నివేదికలు అందజేయాలని ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరమణను కలెక్టరు అదేశించారు. రిజర్వాయర్లు, నీటి ట్యాంకులలో చేప పిల్లల ఉత్పత్తిపై ప్రణాళికలు సిద్దం చేసి నివేదికలు ఇవ్వాలని మత్స్య శాఖ ఏడిని కలెక్టరు అదేశించరు. పొలంబడి కార్య క్రమాలు తూతూ మంత్రంగా నిర్వహించకుండా అధునికవ్యవసాయ పద్దతులపై రైతులకు తెలిపి అధిక దిగుబడి సాధించే పంటను వేసుకునేలా ప్రొత్స హించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూఅధికారి పద్మజ, జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ, నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీఓలు మల్లిఖార్జున్‌రెడ్డి మహేశ్వర్‌రెడ్డి, ఎం దాస్,అన్నిమండలాల తహాశీల్దార్‌లు పాల్గొన్నారు.

## మెగా డిఎస్‌సిపై సంతకం చేయడం హర్షణీయం

– టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి



**మంత్రాలయం,జూన్ 26,ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల హామీల్లో భాగంగా రాష్ట్ర ఐటిశాఖ మంత్రి నారాలోకేష్ మెగా డిఎస్‌సిపై మొదటి సంతకం చేయడం హర ్షణీయమని మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ నల్లగౌను రాఘవేంద్రరెడ్డి అన్నారు. బుధవారం అమరావతిలో రాఘవేంద్రరెడ్డి నారాలోకేష్‌ను మర్యాదపూ ర్వకంగా కలిశారు. మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యాశాఖను నిర్వీర్యం చేసిందన్నారు. నారాలోకేష్ విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చిబడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## విద్యార్థులు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండండి




**నంద్యాల క్రైం, జూన్ 26, ప్రభాతవార్తః**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు నంద్యాల జిల్లా అంతట మాధక ద్రవ్యాల వ్యతిరేకదినోత ్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. యువత చేడుమార్గం వైపు వెళ్లకుండా అన్నివిధాల చేయడం జరుగుతుందని తెలిపారు. బుధవారం అంతర్జాతీయ మాధకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టరు శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, పట్టణంలోని మున్సిపల్ అఫీసు నుండి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టరు కె శ్రీనివాసులు జెండా ఊపీ ర్యాలీ ప్రారంబించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత చేడు మార్గం వైపు వెళ్లకుండా ఉండేవిధంగా అని ్నరకాల నియంత్రణ కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యవంతులుగా జీవించాలని సూచించారు. 100 రోజుల్లో నంద్యాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా కృషిచేస్తామని తెలిపారు. జిల్లాలో మాధకద్రవ్యాల నియంత్రణ కొరకు పిడియాక్టు పెట్టడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రవీణ్‌కుమార్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, సిఐలు ఇస్మాయిల్, రాజారెడ్డి, నరసింహులు, చలపతి, దస్తగిరి, దస్తగిరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి అడ్వాన్స్‌డు సప్లమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల

- నంద్యాల జిల్లా 6వ స్థానం, కర్నూ ్నలు 26వ స్థానం

**నంద్యాల విద్య, జూన్ 26, ప్రభాతవార్తః**
ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డు సప్లమెంటరీపరీక్ష ఫలితాలను బుధవారం రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేశారు. అడ్వాన్స్‌డు సప్లమెంటరీపరీక్ష ఫలితాల్లో మొత్తం 62.21 శాతం ఉత్తీర్ణులుఅయ్యారు. అమ్మాయిలే ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించారు. నంద్యాల జిల్లా రాష్ట్రవ్యాప్తంగా 6వ స్థానం సాధించింది. 4826 మంది విద్యార్థులు హాజరుగా ఇందులో 3,875 మంది ఉత్తీర్ణత సాధించి 80.29 శాతం సాధించి రాష్ట్రంలో 6వ స్థానంలో నిలిచారు. కర్నూలు జిల్లాలో 14064 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 4303 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 30.06 శాతం సాదించి రాష్ట్రంలో చివరిస్థానంగా నిలిచింది. ఈ అభ్యర్థుల ఫలితాలు ప్రకటించడం వల్లఇంటర్ మొదటి సంవత ్సరం కోర్సుల్లో చేరేందుకు విద్యార్థు లకు అవకాశం కల్పిస్తు న్నట్లు ప్రభుత్వ పరీక్షల సంచాలకులు దేవానందరెడ్డి తెలిపారు. అభ్యర్థులు అన్‌లైన్ లో రీకౌంటింగ్, రివేరిఫికేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఈనెల 27 నుంచి జూలై 1 వరకు రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవచ ్చన్నారు. వీటికి దరఖాస్తు చేసుకోవాలనుకుంటున్న అభ్యర్థులు మొబైల్ నం.తో, మెయిల్ ఐడితో అన్‌లైన్‌లో రుసుం చెల్లించాలి. ప్రతి సబ్జెక్టుకు రీ కౌంటింగ్ కోసం రూ.500లు, ప్రతి సబ్జెక్టు యొక్క రీవెరిఫికేషన్ కోసం రూ.1000లు చెల్లించాలి. సబ్జెక్టులవారి గాకూడిన ఎస్ఎస్‌సి మార్కుల జాబితాను అయా పాఠశాలలకు అందజేస్తామని డిఈఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు. పరీక్షల రాష్ట్ర సహాయ సంచాలకుడు దేవేందర్‌రెడ్డి అదేశాలు జారీచేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కొండా సుధాకర్‌రెడ్డి తెలిపారు.



# బజరంగ్‌దళ్ అధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**కర్నూలు విద్య, జూన్ 26, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా బజరంగ్‌దళ్ అధ్వర్యంలో జూన్ 24 నుంచి 30వ తేది వరకు వారం రోజుల పాటు "సేవా సప్తాహం" పేరుతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్ కేంద్ర న్యాయకత్వం పిలుపునిచ్చిన సందర్బంగా కర్నూలు నగరంలో స్థానిక స్వామివివేకానంద సంస్కృత పాఠశాలలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించామని బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ టి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచే ్చసిన విశ్వహిందూ పరిషత్‌రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, సుశీల నేత్రాలయ అధినేత డా.సుధాకర్‌రావులు జ్యోతి ప్రజల్వన చేసి ఉచిత వైద్య కంటి వైద్యశిబిరాన్నిప్రారంభించిన అనంతరంజరిగిన మీడియా సమావేశంలో నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బజరంగ్‌దళ్ అద్వర్యంలో ప్రతి సంవత ్సరం సేవా సప్తాహం పేరుతో అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ఈసంవత ్సరం ఉచిత వైద్యశిబిరాలు, కంటి వైద్యశిబిరాలు రాష్ట్రవా ్యప్తంగా నిర్వహిస్తున్నామని కర్నూ ్నలు నగరంలో సేవా బస్తీలలో నివసిస్తున్న ప్రజల ఆరోగ్య సంరక్షణ కొరకు విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ నిరంతరం కృషిచేస్తుందని గత వారంరోజులుగా బజరంగ్‌దళ్‌కార్యకర్తలు రక్తం కోసం ఇబ్బంది పడుతున్న పేషెంట్లకు రక్తదానం చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో కందేరి సాయిబాబా సంజీవయ్య నగర్, ఏస్ నాగప్పవీది, చిదంబరంరావు వీధి, లాల్ బహుదూర్ నగర్ శాస్త్రీల నుండి విచ్చేసిని దాదాపు 200 మంది వారికి సుశీలనేత్రాలయ అధినేత డా.సుధాకర్‌రావు పర్యవేక్షణలో కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు సందడి మహేష్, పి గురుమూర్తి, ఆర్ఎస్ఎస్ నాయకులు బాలిశెట్టి సుబ్బలక్ష్మయ్య, జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ, స్వామి వివేకానంద సంస్కృత పాఠశాల కరస్పాండెంట్ మేడూరి జోగయ్యశర్మ, ప్రధానోపాధ్యాయులు, మాళిగి భానుప్రకాష్, ఈ నాగరాజు, గిరిబాబు, టిసి మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరులో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంపై ర్యాలీ




**కోడుమూరు,జూన్ 26, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంపై బుధవారం కోడుమూరు సిఐ ముస్సురుద్దీన్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీసు స్టేషన్ నుంచి వైసర్కిల్ దగ్గర వరకు ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు,వైద్య సిబ్బంది,ఆయా పాఠశాలల అధ్యాపక బృందం,పోలీసు సిబ్బంది మాదక ద్రవ్యాలను పూర్తిగా నిషేదించాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐ ముస్సురుద్దీన్ మాట్లాడుతూ గుట్కా,గంజాయి వంటి వాటి బారిన పడి నేడు యువత భవిష్యత్ అందకారం చేసుకుంటుందని, వీటికి బానిసలుగా మారి అనేక వ్యాధుల బారిన పడుతున్నారని, వీటిపై సరైన అవగాహన లేక ప్రజలంతా మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారి జీవితాలను చిన్నా బిన్నం చేసుకుంటున్నారన్నారు. మాదక ద్రవ్యాలను పూర్తి స్థాయిలో రూపు మాపి ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహితంగా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు. అందుకే వీటి బారిన పడకుండా ఉండేందుకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు,గూడూరు,సి.బెళగల్ ఎస్సైలు బాలనరసింహులు,హనుమంతయ్య,తిమ్మారెడ్డిలతో పాటు స్థానిక సెబ్ అధికారులు, ఆయా పాఠశాలల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# డయోరియా, మలేరియా వ్యాదుల పట్ల జాగ్రత్తలు పాటించండి

: 8వ వార్డు కౌన్సిలర్ మిట్టకందాల మహ్బాతుల్లా ఆధ్వర్యంలో అవగాహాన
: ఆరోగ్యశాఖ సిబ్బందితో కలసి వార్డులో ప్రజలకు ఆరోగ్య సూచనలు
: సీజనల్ వ్యాదుల పట్ల తప్పని సరిగ్గా జాగ్రత్తలు తీసుకోండి
: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో పట్టణ అభివృద్ధి



**ఆత్మకూరు జూన్26,ప్రభాతవార్త:** సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు ప్రతి ఒక్కరు తప్పని సరిగ్గా ఆరోగ్యజాగ్రత్తలు పాటించాలని 8వ వార్డు కౌన్సిలర్ మిట్టకందాల మహ్బాతుల్లా పేర్కొన్నారు. బుదవారం పట్టణంలోని తన వార్డులో ఆరోగ్యశాఖ సిబ్బందితో కలసి ప్రతి ఇంటింటికి తిరుగుతూ అవగాహాన కార్యక్రమంను కల్పించారు. ముందుగా వార్డులో ప్రధానమైన రహదారులలో బ్లీచింగ్ పౌడర్, వేస్టు ఆయిల్ ఇతర పారిశుద్ద్య పనులు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మహ్బాతుల్లా మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు సంభించే ప్రమాదం పొంచి ఉందని గుర్తు చేశారు. ముఖ్యంగా డయేరియా, మలేరియా అతిసారా వ్యాదులు సోకకుండా ఆరోగ్య జాగ్రత్తలు పాటించి వేడి వేడి పదార్థాలను ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. విష జ్వరాల భారీన పడితే కోలుకోకవడం చాల కష్టంగా ఉంటుందని వివరించారు. జలుపు, దగ్గు, టైపాయిడ్, డెంగ్యు, చికెన్ గున్య వంటి విష జ్వరాలు సోకకుండా వార్డు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో పట్టణ అభివృద్ధి కొనసాగించే విదంగా టిడిపి ప్రభుత్వం ముందుకు వెళ్తొందని గుర్తు చేశారు. వర్షాకాలంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని మున్సిపల్ అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు సచివాలయ సిబ్బందితో ప్రజల ఆరోగ్య జాగ్రత్తలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మహ్బాతుల్లా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది రాఘవ ప్రసాద్, వెంకట్, ఈశ్వర్, మాలిక్, ఏఎన్ఎంలు కాలేశ్వరిబాయి, మల్లేశ్వరిబాయి, ఎన్విరాల్‌మెంట్ ఏఈ ఓబులేసు, ఆశా కార్యకర్తలు సుజాత, శాంతి, కుమారి, వరలక్ష్మి, యశోద, 8వ వార్డు ఇంచార్జి షాకీర్, కార్పేంటర్ బాష, కేవిపి షఫి, బన్నూరు బషీరూన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలంప్రాజెక్టు, జూన్26,ప్రభాతవార్త**

శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)బుదువారంనాడు లిక్షితాశ్రీ నృత్య కళాశాల,నందికోట్కూరు వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ క్యార్రమంలో ప్రణవాకారం,శివాష్టకం,కామాక్షిస్తుతి, మూషికవాహన,సకలదేవత స్తోత్రం, శివతాండవం, తదితర గీతాలకు సహస్ర,జక్షిత్,హేమశ్రీ,హిమవర్షిణి తదితరులు నృత్య ప్రదర్శన చేసారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# అసైన్డ్ పట్టా భూముల్లో ఎర్రమట్టి అక్రమ తవ్వకాలు

**(మొదటి పేజీ తరువాయి ) :** మట్టి తవ్వకం ఎక్కువగా జరిపారా..?లేదా ఒకవేళ జరిపి ఉంటే వారి పైన ఏవైన చర్యలు తీసుకున్నారా..?లేదా అన్నది కూడా తెలియడం లేదు..?అసైన్డ్ భూమి డి పట్టా కలిగిన భూమిని ల్యాండ్ లెవలింగ్ పేరుతో సంబంధించిన రైతు నుండి ఒక ఎకరమునకు దాదాపు రూ.3లక్షల నుండి రూ.4లక్షలు వెచ్చించి అందులో ఉన్న ఎరమట్టిని అంతా అక్రమ వ్యాపారం చేసే వారు కర్నూలు నగరంలోని రియల్ ఎస్టేట్ వెంచర్లకు తరలిస్తూ ఉంటే అధికారులు అప్పుడప్పుడు తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తూ ఉన్నా కూడా ఈ దందా ప్రతిరోజు కొనసాగుతూ ఉందంటే ఎర్రమట్టి అక్రమ రవాణా ఎంత లాభాలలో ఉందో,ఎంత డిమాండ్ ఉందో అర్థమవుతుంది. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ డీ పట్టా భూములను ఇలా ఎర్రమట్టి తవ్వకాల కోసం ఎకరం రూ.2లక్షల నుండిరూ.రూ.3లక్షలకు కొనుగోలు చేసి భూమిలో ఉన్న ఎర్రమట్టిని కొన్ని పదుల అడుగుల వరకు అందులో ఉన్న ఎర్రమట్టిని తోడేసి భూములను,గనులుగా మారుస్తున్న వారిపైన రెవెన్యూ చట్టం ఏవిధమైన చర్యలు తీసుకుంటుంది..?అసైన్డ్ భూముల విషయంలో ఎర్రమట్టి తవ్వకాలలో రెవెన్యూ చట్టాలు ఏం చెబుతున్నాయో ఎవరికీ తెలియడం లేదు..?గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే అనుచరులుగా కొంతమంది చలామణి అయ్యే వారు ఎర్రమట్టి అక్రమ రవాణా చేసే వారి తరుపున..ఉండి రెవెన్యూ,మైనింగ్,పోలీస్ శాఖలను వారి పని వారు చేయకుండ అడ్డుపడ్డారు. కనీసం ఈ మారిన ప్రభుత్వంలోనైనా ఎర్రమట్టి అక్రమ రవాణా చేసే వారిపైన వారి వెనుక ఉండి అన్ని వారై నడిపే వారిపైన ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటుందో..వేచిచూడాలి..



మండలంలోని నూతన పల్లె గ్రామంలో సర్వేనంబర్ 200,180లలో అసైన్డ్ డి పట్టా కలిగిన భూముల్లో ఎర్రమట్టి అక్రమ తవ్వకాల గురించి కర్నూలు రూరల్ తహశీల్దార్ రామాంజులు నాయక్‌ను **ప్రభాతవార్త వివరణ కోరగా..** నూతన పల్లె విఆర్‌ఓతో విషయం తెలుసుకుని మైనింగ్,పోలీస్ శాఖతో మట్టి తవ్వకాలు జరిగే ప్రదేశాలకు స్వయంగా వెళ్లి పరిశీలించి అక్కడ మట్టి తవ్వకాలు జరుపుతున్న వారిపైన విచారణ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

# తెదేపాతోనే గ్రామాల అభివృద్ధి..

**– ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ పంపాపతి**

**హొళగుంద, జూన్ 26,ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ పంపాపతి అన్నారు. ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ పంపాపతితో పాటు ఆంజనేయులు,జాకీర్ హుసేన్,భాస్కర్,తిప్పన్న,టిడిపి యువ నాయకులు మోయిన్‌లు బుధవారం టిడిపి నాయకులువీరభద్రగౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పంపాపతి మాట్లాడుతూ మండలంలోని ప్రధాన సమస్యలను వీరభద్రగౌడ్‌కు వివరించినట్లు తెలిపారు. ప్రధానంగా ధణాపురం–హొళగుంద రోడ్డు వేయాలని,గ్రామాల్లో రోడ్లు,నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించాలన్నారు. ఇందుకు సానుకూలంగా స ్పందించిన వీరభద్రగౌడ్ ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి కొరకే నేనున్నానని వేదావతి,నగరడోన ప్రాజెక్టులు,రహదారుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ఎస్సీవర్గీకరణ చేపట్టాలని మంత్రులకు వినతి

**పాములపాడు, జూన్ 26, ప్రభాతవార్త:**



ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని రాష్ట్రవిద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎక్సైజ్‌శాఖమంత్రి కొల్లు రవీంద్రలను ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు స్వాములు, రాజు, ప్రశాంత్‌లు బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామి మేరకు ఎస్సీ వర్గీకరణ చేపట్టి హామిని నెరవేర్చాలని మంత్రులకు విన్నవించినట్లు తెలిపారు. మంత్రులు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెడితే అన్ని పార్టీలు మద్దతు తెలపాలని కోరారు.

# పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయాలి : పీడీఎస్‌యూ

**నంద్యాల టెక్కె, జూన్ 26, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం పంపిణీ చేయకుండా పెండింగ్‌లో ఉంచిన పాఠ్యపుస్తకాలు, విద్యాకానుక కిట్లను పంపిణీ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రాంబాబు డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంవత్సరం మొదలైనప్పటికి పాఠశాలలకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు ఆలస్యంగా పాఠ్యపుస్తకాలు అందేవని కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం త్వరగా పంపిణీ చేయాలని కోరారు. పాఠశాలలు ప్రారంభమై ఇప్పటికే రెండువారాలు అవుతోందని ఇప్పటి వరకు పాఠ్యపుస్తకాలు, విద్యాదీవెన కిట్లు, యూనిఫాంలు అందలేదని అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి గత ప్రభుత్వం తెచ్చిన 84, 85, 117 జీఓలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు వినయ్, మహేంద్ర, చరణ్ పాల్గొన్నారు.

# నేను బడికి పోతానంటూ విద్యార్థుల భారీ ర్యాలీ



**నందికొట్కూరుటౌన్, జూన్ 26, ప్రభాతవార్త :**

పట్టణంలోని బైరెడ్డి నగర్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోట విద్యార్థులు బుధవారం నేను బడికి పోతానంటూ విద్యా ప్రవేశం కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి, పిల్లలు బడికి.. పెద్దలు పనికి, పనికి ఎందుకు తొందర.. చదువుకోరా ముందర, బాల్య వివాహాలు వద్దు.. పిల్లల చదువు ముద్దు, పిల్లల చదువు.. భవితకు వెలుగు అంటూ పోస్టర్లు చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సలీంబాష మాట్లాడుతూ ప్రభుత్వ బడులు ప్రజలకు గుడులతో సమానమన్నారు. ప్రస్తుత నూతన ప్రభుత్వం విద్యార్థుల కోసం అమ్మకు వందనం, స్టూడెంట్ కిట్, పిఎం పోషణ్, స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ వంటి అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని బడిఈడు పిల్లలు ఖచ్చితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్, ఉపాధ్యాయులు సాలమ్మ, అరుణ, విజయభారతి, లలితమ్మ, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, మల్లికార్జునరెడ్డి, నాగేషులు, రామిరెడ్డి, బోధనేతర సిబ్బంది మురళీకృష్ణ, పాములేటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ధరఖాస్తు చివరితేది జూలై।

**నంద్యాల విద ్య, జూన్ 26, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా నేషనల్ అవార్డుకు ధరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు జూలై 1 లోపల ధరఖాస్తు చేసుకోవాలని కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి అదేశాలు జారీచేశారు. ఈఏడాది సెప్టెంబరు 5వతేది అవార్డు తీసుకునేందుకు దేశంలో పనిచేసే అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులు ధరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. వీరిని ఎంపిక చేసుకోవడానికి వివిధ పద్దత్తుల్లోకమిటీల ద్వారా ఎంపిక చేసుకుంటారు. టీచింగ్ లర్నింగ్, ఏఫిసియన్స్ మరియు రీసర్చ్ వంటి కోర్సులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఏవరైతే అర్హులైన ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖాధికారిద్వారా రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు వారి యొక్క ప్రొఫైల్స్‌ను పంపించాలని సూచించారు. ఈ సెలక్షన్‌కు నూతన జాతీయ విద్యావిధానం ద్వారా విద్యాబోధనలోని మెలకువలను, బోధనలోని సరళీకృత విధానాల ద్వారా నాణ్యమైన విద్యను అందిచేవారికి ప్రాధాన్యత ఉంటుంది. ప్రొఫైల్స్‌తో వివిధ రకాల సర్టిఫికెట్లను కూడ పొందుపరచాల్సి ఉంటుంది. ఈఅవకాశాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పిల్లల చదువు భవితకు వెలుగు



**నందికొట్కూరు,జూన్ 26,ప్రభాతవార్త:** పిల్లల చదువు భవితకు వెలుగు అని కోట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలీంబాష తెలిపారు. బుధవారం విద్యార్థులచే నేను బడికి పోతా భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని బైరెడ్డినగర్ జిల్లా పరిషత్ బాలురు అధ్యాపకులు నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా ర్యాలీలో బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి,బడికి పోదాం–భవితను మార్చుకుందాం, ప్రభుత్వ బడి చదువులల గుడి, బాల్య వివాహాలు వద్దు చదువే ముద్దు అంటూ నినాదాలు చేసూ పట్టణ వీధులలో ప్లేకార్డ్స్ తో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్, పాఠశాల ఉపాధ్యాయులు సాలమ్మ, అరుణ, విజయభారతి, లలితమ్మ, వెంకటరమణ. మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 29న గురుకులంలో ప్రవేశపరీక్షలు

**– ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ**

**పగిడ్యాల, జూన్ 26,ప్రభాతవార్త :**



పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్దవున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో 6,7,8,9 తరగతుల ఖాళీగాఉన్న సీట్లను భర్తీచేయడానికి 29వతేదీన ఉదయం 10గంటలకు ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు. మంగళవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 6,7,8,9తరగతులలో మిగిలిపోయిన సీట్లభర్తీచేయుటకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ప్రవేశముకోరు తరగతికిసంబంధించి తెలుగు, ఇంగ్లీషు, లెక్కలు,సైన్స్,సోషియల్ సబ్‌జెక్ ్టనందు ప్రశ్నలుం టాయన్నారు. ధరఖాస్తులను 28వతేదీసాయంత్రం 5గంటలవరకుపాఠశాలయందు స్వీకరిస్తామన్నారు. ఆశక్తిఉన్నవారు ఆధార్‌కార్డు, రెండు పాస్ ఫోటోసైజ్ ఫోటోలను తెచ్చి పాఠశాలయందు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. మెరిట్ ఆధారంగా సీటు కేటాయించడం జరుగుతుందనీ ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు.

# ధూమపానం ఆరోగ్యానికి హానికరం



**పాములపాడు, జూన్ 26, ప్రభాతవార్త:** ధూమపానం, మద్యపానం ఆరోగ్యానికి హానికరమని పాములపాడు హైస్కూల్ ఇంచార్జి హెచ్‌ఎం గోపాల్ అనా ్నరు. బుధవారం అంతర్జాతీయ మాధకద్రవ్యాల దినోత ్సవంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మంచి అలవాట్లను అలవర్చుకొని విద్యలో రాణించాలని, తెలిపారు. దూమపానం, మద్యపానం, మాధకద్రవ్యాలు తీసుకోవడం వల్ల కలిగే ప్రాణాంతవ్యాధుల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, భవిత పాఠశాల ఉపాధ్యాయులు షంశుద్దిన్, రాంమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

# అప్పులు వసూలు చేయక పోతే వీఓఏలకు జీతాలు నిలిపివేస్తాం



**జూపాడుబంగ్లా, జూన్ 26,ప్రభాతవార్త:** సిఐఎఫ్,విఆర్ఎఫ్,ఎస్సీ సుబప్లేన్ అప్పులు 90శాతం రికవరీ చేయాలని లేని పక్షంలో విఓఏల జీతాలు నిలిపి వేస్తామని ఏరియా కో–ఆర్డినేటర్ దేగలయ్య హెచ్చరించారు. బుధవారం స్తానిక వెలుగు ఆఫీసు నందు ఏపియం అంబమ్మ ఆధ్వర్యంలో గ్రామ సంఘం బుక్‌కీపర్స్ సమీక్షా సమావేశం జరిగింది. ప్రతి నెల జరగాల్సిన ఆన్‌లైన్ పనులు సక్రమంగా జరగాలని, గ్రామ సమావేశాలు నెలకు రెండు సార్లు జరగాలని ఆమె తెలిపారు. అన్ని రకాల ఆర్థిక లావాదేవీలు ఆన్‌లైన్‌లో సిబిఓ ఖాతాలో సమయానికి ఎంట్రీ చేయాలని ఎల్.సి.ఇస్మాయిల్ తెలిపారు. విఓఏలు గ్రామాలలో విస్తరిస్తున్న డైఏరియా వైరల్ ఫీవర్ మోదైన వాటిపై సభ్యులకు అవగాహాన కల్పించాలన్నారు. ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి గల రైతులకు విత్తనాల కిట్స్ ఇప్పించి ప్రధాన పంటకు ముందే ఈ విత్తనాలు భూమిలో వేసేలా చూడాలని ఎఫ్‌పిఓ సిసిలకు తెలిపారు. ఈ సమావేశంలో సిసిలు నాగేశ్వరరావు, ధన్సింగ్ నాయక్, నాగన్న, జయలక్ష్మి, జయపాల్, అకౌంటెంట్ రమేష్, అన్ని గ్రామాల బుక్‌కీపర్స్ పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండండి



**నందికొట్కూరు,జూన్ 26,ప్రభాతవార్త:** డ్రగ్స్ మహమ్మారికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని పట్టణ సి.ఐ.ప్రకాష్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ టి.సుధాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ప్రపంచ మారకద్రవ్యాల నిరోధక దినోత్సవం సంధర్భంగా స్తానిక శ్రీచౌడేశ్వరీదేవాలయం నుండి పటేల్ సెంటర్ మీదుగా పట్టణంలో విద్యార్థులతో కలిసి డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముఖ్యం అంటూ నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాల గురించి వివరించారు. యువత దేశానికి పట్టుకొమ్మలని మంచి ఆలోచనలతో దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, సెబ్ అధికారులు,యం.యస్.కె.లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోడుమూరు ప్రజల ముంగిటకు వస్తున్న టీడీపీ నేతలు



**కోడుమూరు,జూన్ 26, ప్రభాతవార్త :** ఎన్నికల్లో కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీలో వూహించిన రీతిలో ఇక్కడ ప్రజలంతా టీడీపీకి భారీ మేజార్టీని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఇక్కడ ఈ సారి జరిగిన ఎన్నికల్లో వైసీపీకి మేజార్టీని తీసుకువచ్చేందుకు ఆ పార్టీ శ్రేణులు పన్నిన వ్యూహం బెడసికొట్టిన విషయం తెలిసిందే. ఈ తీరుపై నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు ప్రజలంతా టీడీపీకి తెచ్చిన మేజార్టీని చూసి ఆ పార్టీ నాయకులంతా కంగుతిన్నారనే చెప్పాలి. అందుకే ఇక్కడి జనం టీడీపీకి బాసటగా నిలువడంతో కోడుమూరు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపేందుకు కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి,కోడుమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సినియర్ నేత ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి కోడుమూరులోని అన్ని వార్డులల్లో పర్యటించేందుకు కార్యక్రమాన్ని రూపొందించుకుంటున్నారు. ఈ మేరకు నేతల పర్యటనలను విజవంతం చేసేందుకు కోడుమూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఎల్లప్ప నాయుడు ఇక్కడి పార్టీ శ్రేణులంతో సమావేశం నిర్వహించారు. ఈ పర్యటనల కార్యక్రమాలకు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,బాలక్రిష్ణ,జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘాలు,జనసేన కార్యకర్తలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

# యువత మేల్కో... డ్రగ్స్ మానుకో




**కొలిమిగుండ్ల, జూన్ 26, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ మాధక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కొలిమిగుండ్ల సిఐ గోపినాథ్‌రెడ్డి అద్వర్యంలో జూనియర్ కళాశాల విదా ్యర్థులు ర్యాలీగా బయలుదేరి ఆర్జీబి బ్యాంకు వరకు ర్యాలీగా వచ్చి తిరిగి ఆర్టీసి బస్టాండ్ అవరణలో మానవహారం నిర్వహించి డ్రగ్స్ వ్యసనం, బానిస వ్యసనం యువత మేల్కో...డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు అనే నినాదాలతో బస్టాండ్ అవరణలో హోరెత్తించారు. ఈకార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, లెక్షరర్‌లు మల్లేష్‌యాదవ్, ఒబన్న, ఓబయ్య, జాన్సన్, రంగడు తదితర లెక్షరర్‌లు, పోలీస్ సిబ ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు మానవ మనుగడకు వినాశకాలు..

**: మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు..**

**: ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంపై భారీ ర్యాలీ..**




**కోసిగి, జూన్ 26, ప్రభాతవార్త ;** మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు మానవ మనుగడకు వినాశకాలని, ముఖ్యంగా మాదక ద్రవ్యాలతో జీవితాలను నాశనం చేసుకోరాదని కోసిగి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ మహాబూబ్ బాష, కోసిగి ఎస్ఐ సతీష్కుమార్, పిహెచ్సి డాక్టర్ నిరంజన్రెడ్డిలు అన్నారు..బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్స వంసందర్భంగా కోసిగిలో పలు పాఠశాలల విద్యార్థులచే భారీ ర్యాలీని నిర వ్వహించారు..అంతకు ముందు పాఠశాలల్లో, కళాశాలల విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు..సోమవారం ఉదయం నుండే విద్యార్థులతో గ్రామంలో యువతా మేలుకో-భవిత మలుచుకో-డ్రగ్స్ వదులుకో అంటూ నినాదాలు చేసుకుంటూ భారీ ర్యాలీని నిర్వహించారు..అనంతరం స్థానిక వైఎస్సార్ సర్కిల్ నందు మానవ హారం ఏర్పాటు చేసారు.. ఈ సందర్భంగా ఎన్ఫోర్సుమెంట్ బ్యూరో సీఐ మహాబూబ్ బాష మాట్లాడుతూ కొందరు విద్యార్థులు, యువత కొత్త పరిచయాల ద్వారా చెడు వ్యసనాలకు దగ్గరై డ్రగ్స్ సేవించడంమొదలు పెడతారని తుదకు వాటికి బానిసలై దొంగతనాలు చైన్స్నాచింగ్, ఇతర నేరాలకు పాల్పడుతున్నారని, ముఖ్యంగా డ్రగ్స్ వాడకం వలన ఆరోగ్యపరంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతూ ఇంట్లోని తల్లిదండ్రులకు చెడ్డపేరును తీసుకొస్తున్నారన్నారు..విద్యార్థులు తమ లక్ష్యాలను అధిగమించే విధంగా చదువులలో రాణించాలనన్నారు.. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్నివిద్యార్థులందరూ నిలబెట్టుకుని చదువులలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు..ఎవరైనా మాదక ద్రవ్యాలకు సంబందించిన నేరస్తుల సమాచారాన్ని పోలీసులకు అందించాలని, ప్రతి విద్యా సంస్థల వద్ద పెద్ద బోర్డులు ఏర్పాటు చేసి డ్రగ్స్ అనర్థాలపై చైతన్యం తీసుకొస్తామన్నారు..గంజాయి, హెరాయిన్, కొకైన్ లాంటి డ్రగ్స్ రవాణా చేసినా, అమ్మినా, సేవించినా, ఎన్పియస్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తారని, ఒకసారి డ్రగ్స్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డుల్లో పేరు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, ముఖ్యంగా పాస్పోర్టు, వీసాల వంటివి రావని, సమాజంలో గౌరవం కోల్పోతారనితెలిపారు.. ఎవరైనా డ్రగ్స్ బారి నుండి బయట పడాలంటే పోలీసు శాఖ నుండి సహాయం అందిస్తామని, డ్రగ్స్ సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా 112కు లేదా 100కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగాఉంచడం జరుగుతుందనా న్నరు.. అనంతరం వివిధ కార్యక్రమాలను నిర వ్వహించారు.. ఈ కార్యక్రమంలో బాలుర జిల్లా పరిషత్తుఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఖలీల్అహ్మద్, సెబ్ ఎస్ఐ రమేష్బాబు, బాపురం చెక్పోస్టు ఎస్ఐ నారాయణస్వామి, సెబ్ సిబ్బంది, పోలీసులు, తదితరులు పాల్గొనా న్నరు..

## పెండింగ్లో ఉన్న పాఠ్యపుస్తకాలు, విద్యాకానుక కిట్లు పంపిణీ చేయాలి



**ఆదోని రూరల్,జూన్ 26,ప్రభాతవార్త :** పెండింగ్లో ఉన్న పాఠ్యపుస్తకాలు,విద్యాకానుక కిట్లు తక్షణమే పంపిణీ చేయాలని పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అఖండ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో పిడిఎస్యు ఆద్వర్యంలో సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై రెండు వారాలు గడుస్తున్నా కూడా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు,విద్యాకానుక కిట్లు పంపిణీ చేయకుండ విద్యాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు,మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలు చేయాలన్నారు. వ్యర్థ పదార్థాలు,చెట్లు,గడ్డితో నిండిపోయిన ప్రభుత్వ స్కూల్గ్రౌండ్స్ను తక్షణమే శుభ్రపరచాలన్నారు. ఈ కార్య క్రమంలో పిడిఎస్యు పట్టణ నాయకులు పవన్,సతీష్,రమేష్,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన విత్తనాలతో అధికదిగుబడులు సాధించవచ్చు -ఎన్ఎస్సీమార్కెటింగ్ మేనేజర్




**పగిడ్యాల, జూన్ 26,ప్రభాతవార్త :** రైతులు నాణ్యమైన విత్తనాలతో అధికదిగుబడులు సాధించవచ్చని ఎన్ఎస్సీ మార్కెటింగ్ మేనేజర్ శ్యామ్ప్రసాద్ అన్నారు. పగిడ్యాల నేషినల్ సీడ్కార్పొరేషన్వారి ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఎన్ఎస్సీ మార్కెటింగ్ మేనేజర్ శ్యామ్ప్రసాద్, ఐఎఫ్ఎఫ్సిఓమార్కెటింగ్ మేనేజర్, కె.మహేష్, కర్నూలు జిల్లా సహకారబ్యాంకు ఛీఫ్ మేనేజర్ కె.సరోజమ్మ, సంఘం సీఈఓఎస్. ఖజామోహిద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్బ్గా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలు విత్తితే మంచి దిగుబడుసాధించవచ్చన్నారు. విత్తనాలపై రైతులకు అవగాహన కలిగివుండాలనీ విత్తనాల గురించి వివరించారు. ఐఎఫ్ఎఫ్సిఓ మేనేజర్, ఎన్ఎఎన్ఓ డిఏపిఎన్ఎఎన్ఓ యూరియా వాడకం గురించి వివరించారు. అదేవిధంగా పంటలకు పిచికారి మందులు తక్కువగా వాడాలనీ తెలిపారు. డిసిసిబి బ్యాంకుఛీఫ్ మేనేజరు రైతులు డిపాజిట్ చేసుకుని పొదుపు చేసుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## సాంఘీక సంక్షేమ శాఖ మంత్రిని కలిసిన పెండేకల్ ఆర్ఎస్ హాస్టల్ వార్డెన్ సుంకన్న



**తుగ్గలి,జూన్ 26,ప్రభాతవార్త :** అమరావతి సెక్రటేరియేట్లో ఏపి రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోల బాలా వీరాంజనేయ స్వామి బుధవారం భాద్యతలు స్వీకరించారు. సాంఘీక సంక్షేమ శాఖ మంత్రిగా భాద్యతలు స్వీకరించిన ఆయనను పెండేకల్లు ఆర్ఎస్ హాస్టల్ వార్డెన్ సుంకన్న మర్యాద పూర్వకంగా కలుసుకుని ఆయనకు పుష్పగుచ్చాన్ని అందచేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం కర్నూలు జిల్లాలోని సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను,వసతి గృహ సంక్షేమ అధికారులకు ఉన్న సమస్యలను మంత్రికి వివరించి వినతిని అందచేయడం జరిగిందని తెలిపారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించి పరిష్కార మార్గానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహ అధికారుల సంఘం అధ్యక్షుడు విజయ్కుమార్,జనరల్ సెక్రటరీ ఎన్ భాస్కర్రావు,ట్రెజరర్ రాంబాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలి

**పత్తికొండ,జూన్ 26,ప్రభాతవార్త :** పెండింగ్లో ఉన్న పాఠ్యపుస్తకాలు వెంటనే పంపిణీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు మధు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది విద్యాసంవత్సరం ప్రారంభమైనప్పటికీ ఇంకా ఉన్నత విద్యాశాఖాధికారులు విద్యార్థులు చదువుతున్న పాఠశాలల్లో పూర్తిస్థాయిలో పుస్తకాలు పంపిణీ చేయకుండ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పాఠ్యపుస్తకాలు ఇవ్వకపోవడంతో బడుగు,బలహీన వర్గాల పిల్లలు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా పాఠ్యపుస్తకాలు,విద్యాకానుక కిట్లను పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## మేజర్ పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయండి

**గోనెగండ్ల జూన్ 26 ప్రభాతవార్త :** మేజర్ గ్రామపంచాయతీ గోనెగండ్లలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్య పరిష్కారానికి 15వ ఆర్థిక సంఘం ప్రతినిధులు ప్రత్యేక నిధులు విడుదల చేయాలని గోనెగండ్ల మేజర్ సర్పంచ్ హైమావతి,అడ్వకేట్ చంద్రశేఖర్ కోరారు.ఆర్థిక సంఘం ప్రతినిధులకు సమస్యలు వాటి పరిష్కారానికి కావాల్సిన నిధులకు సంబందించిన వినతి ప్రతం వారు అ ందజేశారు. బుధవారం కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ సమావేశం భవనం నందు ఉమ్మడి జిల్లాల జెడ్పిసీఈవో, డీపీవో,డీఎల్పీవో,ఎంపీడీవో,ఈవోఆర్డీ,పంచాయతీ సర్పంచ్లు,కార్యదర్శుల సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశ అనంతరం ఆర్థిక సంఘం ప్రతినిధులను గోనెగండ్ల మేజర్ సర్పంచ్ హైమావతి,అడ్వకేట్ చంద్రశేఖర్ కలిశారు.గ్రామంలో నెలకొన్న తాగునీటి,సీసీరోడ్లు,డ్రైనేజి,వీదిదీపాలు, తదితర సమస్యలను వివరించి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరారు.అందుకు స్పందించిన ప్రతినిధులు సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## రాయలసీమయోదుడు బైరెడ్డి వారసురాలికి పార్లమెంటులో సముచిస్థానం



**కోవెలకుంట్ల, జూన్ 26,ప్రభాతవార్త :** రాయలసీమలో చారిత్రకలో రాజకీయాల్లో ప్రస్థానములో తనకంటు ఒక పేజీని స్వతమాగా రాసుకున్నటువంటి గొప్పయోదుడు బైరెడ్డిరాజశేఖరెడ్డి వారసురాలకు పార్లమెంటు సముచిత స్థానము దక్కిందని రాష్ట్ర తెలుగు దేశం పార్టి కార్యదర్శి గడ్డంరామకృష్ణారెడ్డి అన్నారు. బుదవారము కోవెలకుంట్లలో అయన విలేకర్లతో మాట్లాడుతూ బైరెడ్డి రాజశేఖరరెడ్డి నందికోట్కూరునుండి వారసత్వంగా రాజకీయాల్లోకి ప్రవేశించి అటు నందికోట్కూరు కర్నూలు అసెంబ్లీ స్థానాల్లో తనదైన ముద్రను వేసి రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేఖముగా రాజకీయలకు అతీతంగా రాయలసీమ వాదాన్ని నెత్తిన ఎత్తుకుని రాయలసీమ వ్యాప్తంగా పాదయాత్ర చేసి ఎందరో మహానేతలను ఏకతాటిపై తీసుకుని వచ్చా రాయలసీమ వాదాన్ని డిల్లీ స్థాయిలో వినిపించిన ఏకైక నాయకుడుబైరెడ్డి రాయలసీమలో ఎన్నో గొప్ప రాజకీయల కుటుంబాలు నేతలు ఉన్నప్పటికి రాయలసీమ వాదనను నెత్తిన ఎత్తుకుని నీటి విషయంలో సీమకు జరుగుతున్న అన్యాయాన్ని చలో డిల్లీ కార్యక్రమంతో ప్రస్తుత బిజెపి గవర్నమెంటుకు వినిపించేలా దేశ రాజదాని డిల్లీ మహానగరము నందు గర్జించిన సీమ పౌరుషవీరుడు బైరెడ్డి అయన వారసత్వంను పుణికిపుచ్చుకున్నటువంటి బైరెడ్డి శబరి 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు దేశం పార్టి తరుపున నంద్యాల పార్లమెంటు నియోజక వర్గం నుండి పోటీ చేపి బారీ విజయాన్ని సొంతము చేసుకుని డిల్లీలో అడుగుపెట్టిందన్నారు.చివరకు మొదటి సారి యంపిగా ఎన్నికైన కూడా మా నాయకుడు రాష్ట్రముఖ్యమంత్రి అమెకు పార్లమెంటులో డిప్యుటి ఫ్లోర్ లీడరుగా ఎన్నికచేయడము చాలా అనందమని చెప్పారు.అందుకు మానాయకుడు రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు దన్యవాదాలు చెప్పారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి



**కొత్తపల్లి,జూన్26,ప్రభాతవార్త :** మండలంలోని శివపురం,సింగరాజుపల్లి,గుమ్మడాపురం తదితర గ్రామాలలో విరోచనాలతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.ప్రభుత్వ అధికారులు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సిపియం మండల నాయకులు ఎన్.స్వాములు,ఎన్.సంజీవరాయుడు డిమాండ్ చేశారు.వర్షాకాలం ప్రారంభమై గ్రామాల్లో నీరు కలిషితమవుతున్నాయి.ఆర్డబ్ల్యూఎస్,పంచాయతీ అధికారులు నీళ్ల ట్యాంకులను శుభ్రం చేయుంచడంలేదు గ్రామాలలో మురుగు కాలువలను శుభ్రం చేయించి,బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు.ఆర్డబ్ల్యూఎస్,అధికారులు నీళ్ల ట్యాంకులను శుభ్రసరిచి క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలన్నారు.వైద్యసిబ్బంది అక్కడక్కడ మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు.

## ఉద్యాన సాగు పంటల పనులు వెంటనే చేపట్టండి -ఎంపిడిఓ జవహర్ బాబు

**కొత్తపల్లి,జూన్26,ప్రభాతవార్త :** ఉపాధిహామి పథకం ద్వారా రైతులు పంట పొలాలలో విరివిరిగా ఉద్యాన సాగు పంటలు గుర్తించి పనులు వెంటనే చేపట్టాలని ఎంపిడిఓ జవహర్ బాబు ఉపాధి సిబ్బందిని కోరారు.ఆయన బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధిహామి ఎపిఓ రేష్మ అధ్వర్యంలో ఉపాధిహామి సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట పొలాలలో పండ్లమొక్కల పెంపకానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.ముఖ్యంగా మునగ సాగుకు 150 ఎకరాలు లక్ష్యంగా నిర్ణయించడమైనదని వాటిలో 130 ఎకరాలను మండలంలో మునగ సాగు గుర్తించి 86.42 ఎకరాల మునగ సాగు లక్ష్యం పూర్తిచేశామన్నారు.లక్ష్యాన్ని వందశాతం పూర్తి అయ్యేలా ఉపాధిహామి సిబ్బంది చొరవచూపాలన్నారు.ఐటిడిఏ క్రింద చెంచు రైతు కూలీలకు ఉద్యాన తోటల సాగుకు 150 ఎకరాలు లక్ష్యం ఇచ్చారని ఇప్పటికి 30 ఎకరాలు గుర్తించి 16.34 ఎకరాలు పూర్తిచేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఎపిఓ రాజునాయక్,ఈసీ శ్రీనివాసులు,సిఓలు నాగేశ్వరరావు,బాలాజి నాయక్,తదితర ఉపాధిహామి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉలిగయ్యను సన్మానించిన ఏపీ టీచర్స్ ఉద్యోగ సంఘాల నాయకులు



**కౌతాళంరూరల్, జూన్26, ప్రభాతవార్త;** కౌతాళం టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్యను బుధవారం ఉద్యోగ సంఘాలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకుడి చేతులమీదుగా డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎల్లవేళలా మీకు అండగా ఉంటాను, మీరు తీర్చిదిద్దే ప్రతి అక్షరం పిల్లల భవిష్యత్ను మార్చే విధంగా ఉండాలన్నారు. గ్రామ పాఠశాలల ఆవరణాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా, పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. గ్రామాల్లో అక్షరాస్యత పెంచే దిశగా అడుగులు వేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామాల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని తనదృష్టికి వచ్చిందని, త్వరలోనే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్రన్న, బసవరాజు, మణికంఠ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ను కలిసిన మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న



**పగిడ్యాల, జూన్ 26, ప్రభాతవార్త :** నంద్యాలలో మంగళవారం మధ్యాహ్నం న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖమంత్రి ఎన్ఎండి ఫరూక్ను పగిడ్యాల మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్నకలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రి అయిన సందర్భంగా ఎన్ఎండి ఫరూక్కు బిచ్చన్న శుభాకాంక్షలు తెలిపారు. 2009లో నందికొట్కూరు నుండి టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థిగా పోటీసిన చిమ్మె బిచ్చనకు మంత్రి ఎన్ఎండి ఫరూక్కు రాజకీయ అనుబంధం వుండటంతో వారు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. నంద్యాల జిల్లా నుండి మంత్రి అయిన ఎన్ఎండి ఫరూక్ను కలిసి శుభాకాంక్షలు తెలిపామని మాజీ జెడ్పీటిసిచిమ్మె బిచ్చన తెలిపారు.

## మారకద్రవ్యాలం అలవాటుతో జీవితాలు అధోగతి



**గోనెగండ్ల జూన్ 26 ప్రభాతవార్త :** మారకద్రవ్యాలను వాడటం అలువాటు చేసుకుంటే వారి జీవితాలు అధోగతి పాలవుతాయని గోనెగండ్ల సీఐ రామకృష్ణయ్య అన్నారు.బుధవారం గోనెగండ్లలో మారకద్రవ్య వ్యతిరేఖ దినోత్స వం సందర్భంగా ప్రభుత్వం జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులకు మారకద్రవ్యాల వలన కలిగే నష్టాలు,వాటిని వాడితే చట్టప్రకారం మారకద్రవ్యాలఅ చట్టాలు,మరియూ శిక్షలు గురించి అవగాహన కల్పించారు.విద్యార్థులు మారకద్రవ్యాల జోలికి వెళ్లకుండా ఉండాలని తమ జీవితాలు నాశనం చేసుకోరాదని కోరారు.మారకద్రవ్యాల సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెం 14500కు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## డోన్ అసెంబ్లీ కో-ఆర్డినేటర్గా వడ్డే మహారాజ్



**నంద్యాల, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధిః** రాష్ట్ర పార్టీ అదేశాల మేరకు భారతీయజనతా పార్టీ నంద్యాల జిల్లా పార్లమెంటు కో-ఆర్డినేటర్ అభిరుచి మధు నాయకత్వంలో డోన్ అసెంబ్లీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్ధేశం చేయడం జరిగింది. ఈకార్యక్రమ ముఖ్యఉద్దేశం డోన్ అసెంబ్లీ కో ఆర్డీనేటర్గా ఏకగ్రీవంగా వడ్డే మహారాజు ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మండల రూరల్ స్థాయి అధ్యక్షులను కూడ ఎన్నుకోవడం జరిగింది. డోన్ టౌన్అధ్యక్షుడిగా కె ఆశోక్కుమార్ను ఎన్నుకోవడం జరిగింది. డోన్ రూరల్ అధ్యక్షుడిగా దేవేంద్రను, ప్యాపిలి మండల అధ్యక్షులుగా రమేష్ను, బేతంచెర్ల రూరల్ అధ్యక్షులుగా అంజనేయులును ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమానికిముఖ్య నాయకులు రాష్ట్ర కార్యవర్గసభ్యులు బి లింగన్న,డోన్ మాజీ అసెంబ్లీ కో ఆర్డినేటర్ రమణ, ఉపాధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎర్రమాల బామణి, లక్ష్మీరెడ్డి, రామయ్య, బి రమేష్, కెసి మద్దిలేటి, రామయ్య తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పార్థసారథిని సన్మానించిన ఎస్టియు నాయకులు



**ఆదోని,జూన్ 26,ప్రభాతవార్త :** పట్టణంలో బిజెపి,టిడిపి,జనసేన కూటమి తరుపున పోటీ చేసి విజయం సాధించిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథిని ఎస్టియు నాయకులు బుధవారం సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్టియు రాష్ట్ర సహాధ్యక్షులు నాగరాజు,జిల్లా ఉపాధ్యక్షులు రమేష్నాయుడులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పార్థసారథి నియోజకవర్గ అభివృద్ధితో పాటు ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. పురపాలక పాఠశాలల యందు గత 14సం॥లుగా అప్గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాల నందు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను వెంటనే మంజూరు చేయాలని,సిపిఎస్ను రద్దు చేసి ఓపిఎస్ను పునరుద్ధరించాలన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో చాలా ఎయిడెడ్ విద్యాసంస్థలకు మూత వేశారని పట్టణంలో మూడు ఎయిడెడ్ విద్యాసంస్థలైన టిజిఎల్వి,వైఎంకె,జిహేశ్వర పాఠశాలలు మూసివేసి ఆయా ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో విలీనం చేశారని కావున పట్టణంలోని విద్యార్థులకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ వీరచంద్ర యాదవ్, అసోసియేట్ అధ్యక్షులు నాగేంద్రప్ప,జిల్లా కౌన్సిలర్ నరసింహులు,పట్టణ శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె రవి,యస్ భీమరాజు,నాయకులు రాజాసతీష్,ఉరుకుందప్ప,ప్రహ్లాద, రామయ్య, నాగప్రసాద్,జ్యోతిమూర్తి,నారాయణ,అయ్యప్ప,కాశీ విశ్వనాథ్,శ్రీనివాసులు, భాస్కరాచారి,గంగానాయక్ ,వెంకట్రాంరెడ్డి,నాగేంద్రగౌడ్,జయరాం,నిరంజన్రెడ్డి,శ్రీరాములు,ప్రసాద్,కళ్యాణ్ రావు పాల్గొన్నారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు,జూన్26,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వా మివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడుతు న్నాయి.కాగా సా క్షిగణపతిస్వా మివారికి పంచామృతాల తోనూ,ఫలుఫలోదాకాలతోనూ, హరిద్రోదకం,శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## కేసు నమోదు

**మిడుతూరు, జూన్26, ప్రభాతవార్త;** మండలంలోని పీరుసాహెబ్పేట గ్రామ సమీపంలో జరిగిన ఘర్షణలో పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం గ్రామ సమీపంలో జరిగిన ఘర్షణలో నరసమ్మ, శివ, లక్ష్మినారాయణ, ఆంజనేయులు, రమణమ్మలపై దాడి జరిగిందని, దీంతో రమణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వడ్డే వెంకటరమణ, వడ్డే మధు, వడ్డే గోపాల్, మధుకృష్ణ, శివకృష్ణ, రామకృష్ణలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## దోమల నివారణకు మందు పిచికారి



**దేవనకొండ,జూన్ 26,ప్రభాతవార్త :** జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ చంద్రశేఖర్ ఆద్వర్యంలో బుధవారం మండలంలోని తెర్నేకల్ గ్రామంలో ఎస్డబ్ల్యు హాస్టల్ గర్ల్స్ బాయ్స్ హాస్టల్కు అదేవిధంగా దేవనకొండలోని కేజీబివి హాస్టల్ భవన సముదాయాలకు మలాథియన్ 25శాతం దోమల నివారణకు పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో సబ్యూనిట్ ఆఫీసర్ సాయిబాబా, పిహెచ్సి సూపర్వైజర్స్ రంగస్వామి,జయలక్ష్మి, శ్రీధర్,ఏఎన్ఎం, ఎంఎల్హెచ్పి,ఆశాలు పాల్గొన్నారు.

## త్వరలో వైసిపి పార్టీ మూసివేత..!

**:- ఎంహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్**

**ఆదోని రూరల్,జూన్ 26,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసిపి పార్టీ త్వరలో మూతపడుతుందని ఎంహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బిజెపితో చేయి కలిపి తనకు ఓటు వేసిన ఓటర్లను మోసం చేసిన వైసిపి అధినేత జగన్మోహన్రెడ్డి నిజస్వరూపాన్ని ప్రజలు తెలుసుకుంటున్నారన్నారు. ఎన్నికల సమయంలో తాము బిజెపికి దూరం అని సింహం సింగిల్ అని సభలలో,సోషల్ మీడియాలోనూ ఊదరగొట్టి మోసపూరితంగా 40శాతం ఓట్లు పొంది కూడా చిత్తుచిత్తుగా జగన్ ఓడిపోయారని నేడు లోక్సభ స్పీకర్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థికి మద్దతు తెలిపి ఓటర్లను మోసం చేశారన్నారు. టిడిపి అధినేత,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రంలో బిజెపికి మద్దతు ఇవ్వడానికి రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు,సహకారం అనే షరతులు పెట్టి మంత్రి పదవులు,కేంద్రప్రభుత్వ సహాయ సహకారాలు సాధించుకోగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మాత్రం రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి షరతులు పెట్టకుండ బేషరతుగా మద్దతు ఇవ్వటం విచిత్రంగా ఉందన్నారు. కాని ఇది తనను మరలా జైలుకు పంపకుండ కేంద్రంతో జగన్ కాళ్ల బేరానికి వస్తున్నాడని స్పష్టంగా తెలుస్తుందన్నారు. తనకు వ్యక్తిగత స్వార్థం తప్ప ప్రజల మేలు కోసం ప్రత్యేక సిద్ధాంతం లేదని జగన్ నిరూపించుకున్నాడన్నారు. గెలిచిన ఎమ్మెల్యేలు సైతం పక్క చూపులు చూస్తున్నారనే వార్తలు చూస్తుంటే మరో ఆరు నెలలు లేదా ఏడాదిలోపు వైసిపి పార్టీ జెండా పీకేసి మరో పార్టీలో కలిపేసినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు.

# జనప్రభంజనమైన తేదేపా విజయేత్సవా ర్యాలి



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్26, ప్రభాతవార్త :** తేదేపా విజయేత్సవా ర్యాలి సుండిపెంటలో పసుపు దండుతో జనప్రభంజనమైంది. వాడావాడాల సంబరాలు మిన్నంటుతున్నాయి. శ్రీశైలం నియేజవర్గం ఏమ్మెల్య్ బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి ప్రజలు, పారి ్టశ్రేణులు ఎక్కడ చూసిన జననీరాజానాలతో స్వాగతాలు పలుకుతున్నారు. తమ నేతను కలసి శాలువాలతో, పూల దండలతో, పూల బోకేలతో, తమ కరకాల ద్వనులతో అబివాదం చేస్త మురిసిపోతున్నారు. క్షేత్ర అభివృద్దిపై దేవస్థానం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపధ్యాంలోనే శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్య్ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి రెండు రోజుల నుండి శ్రీశైలం, సుండిపెంటలో కలియతిరుగుతున్నారు. బుదువారం నాడు శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదనంతరం శ్రీశైలం గ్రామం కొత్తపేట ఎస్సికాలనీలో ఓట్ ఫర్ ధ్యాంక్స్ కార్యక్రమంలో స్థానిక మహిళలతో ముఖాముఖిలో పాల్గోని సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ ఎన్నికల్లో తమను ఏమ్యేల్యగా గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని తెలిపారు. తదుపరి సాయంకాలంలో సుండిపెంటలో విజయేత్సవా ర్యాలిలో పాల్గొన్నారు. ఏమ్యేల్య్ బుడ్డా రాజాశేఖర్‌రెడ్డి సుండిపెంట బస్టాండు సెంటర్‌లో ప్రజలను ఉద్ధేశించి ప్రసంగించారు. ఏమ్మెల్య్ మాట్లాడుతూ గ్రామానికి కావాల్సిన నిధులను మూడు నాలుగు నెలలోపు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను నిలబెట్టుకునే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 5 దస్త్రలపై సంతకాలు చేయడం జరిగిందని వివరించారు. అదే విధంగా నియేజవర్గంలో పార్టిలో మంచితనంగా మెలిగిన వారికి పార్టిలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం ఉమ్మడి కూటమిలో కలసి పనిచేస్తుందని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవలన్నారు. గతంలో జరిగిన విధంగా అక్రమాలు జరిగితే సహించేదిలేదని అన్నారు. తేదేపా అంటే క్రమశిక్షణకు మారు పేరు అని అన్నారు. పార్టి శ్రేణులు ఎవ్వరైన తప్పు చేస్తే చర్యలకు కూడా వెనుకాడాబోమని వ్యాక్యనించారు. ఏపి అబివృద్ధికి ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి అందరం బాగస్వాములై కలిసి పనిచేయాలని తెలిపారు. స్థానిక బస్టాండు సెంటర్ నుండి పూర్ణనంద అశ్రమం, చాపల మార్కేట్, కాకుల సెంటర్ మీదుగా అంబేధ్కర్ సెంటర్, రెడ్ల కల్యాణ మండపం వరకు ర్యాలి కొనసాగింది. ఈ ర్యాలిలో తమ గెలుపును కాంక్షిస్తూ ఇది ప్రజా విజయం అని అబివాదం చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియేజకవర్గం పార్టి సమన్వయ కర్త యుగందర్‌రెడ్డి, స్థానిక నాయకులు అడుసుమల్లి సుబ్బారావు, జంకె రామసుబ్బారెడ్డి, ఉమా, గుండయ్య, ప్రవిణ్, గాధం మల్లేష్, నాగేళ్ల సురేష్, రహంతుల్లా, జావేద్, కన్నయ్య, ఉమ్మడి కూటమి జనసేన, బాజాపా నాయకులు పాల్గోన్నారు.

## రోడ్లే లేనప్పుడు మరమ్మత్తుల కోసం అంచాల ఎలాసార్-బిసి



**నంద్యాల, జూన్ 26, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో చాల చోట్ల రోడ్లే లేవని మరమ్మత్తుల కోసం అంచనాలు ఎలా తయారు చేయాలని అదికారులు అంటున్నారని రా ష్ట్ర రోడ్డు భవనాల శాఖమంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. బుదవారము సచివాలయం తనకు కేటాయించిన చాంబర్‌లో బిసి జనార్ధనరెడ్డి మంత్రిగా బాద్యతలుకుటుంబసభ్యులతో కలిసి స్వీకరించారు. అనంతరము అ శాఖ ఉన్నతిదికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భముగ రోడ్ల బాగు కోస అంచనాలు తయారు చేయాలని అయన వారిని కోరగా చాలా చోట్ల రోడ్లే లేవని వాటిని ఎలా అంచనాలు తయారు చేయాలి సార్ అన్నారు చెప్పారు. దీనతో తనకుచాలా అశ్చర్యము కలిగించిందని చెప్పారు. రా ష్ట్రంలో2014-2019 వరకు తెలుగు దేశం పార్టి రాష్ట్రాన్ని పాలించింది నాడు తాము రోడ్డు భవనాలశాఖకు రూ 149000వేల కోట్లు కేటాయించి రూ 18వేల కోట్లు ఖర్చ చేశామని చెప్పారు. దాదాపు 80శాతము ఖర్చు చేశామని అయన చెప్పారు. అయితే 2019నుండి 2024 వరకు వైసిపి ప్రభుత్వం పాలించి రాష్ట్ర ంలోని రోడ్లను సర్వనాశనము చేసిందన్నారు. వారి ప్రభుత్వంలో కేవలము 19428కోట్లు బర్జెట్‌లో కేటాయించారు ఖర్చు పెట్టింది కేవలము 9వేల కోట్లు మాత్రమే అన్నారు. దీని ప్రకారము 46శాతము మాత్రమే ఖర్చు చేశారని చెప్పారు. దేశం, రాష్ట్రం ప్రగతి పథములో ఉందనడానికి రోడ్డు చిహ ్నలని చెప్పారు. అందుకే మన రాష్ట్రంనకు పెట్టుబడుల పెట్టడానిక ఎవరు ముందుకు రాలేదన్నారు. వచ్చిన వారు ఇక్కడి రోడ్లు ఇతర వాటిని చూసి పారి పోయారని చెప్పారు. ఇక నుండి ఏ రోడ్లు గుంతల మయం కాకుండా చూస్తామని అలాగే పెట్టుబడులను అకర్శిస్తామన్నారుజ

## విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర



**గడివేముల, జూన్26, ప్రభాతవార్త;** గడివేములలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారంనాడు జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఎంఈఓలు మేరీ సునీత, విమల వసుంధరదేవి మాట్లాడుతూ విద్యాభి వృద్ధిలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అన్నారు. కావునా ఉపాధ్యాయులందరూ విద్యార్థుల ప్రగతికి దోహదపడాలని, హెచ్‌ఎంలు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందేటట్లు చూడాలన్నారు. ఈ సందర్భంగా ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో నిజాం ఇన్‌స్టిట్యూట్ నుంచి ఫిజియోథెరపీ డాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిజియోథెరపీ వల్ల కలిగే ప్రోజనాలను వివరించారు. వివిధ రకాలైన ఎక్సర్‌సైజ్‌లను సూచించారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాఉలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిని కలిసిన మండల అంగన్‌వాడీలు



**గడివేముల, జూన్26, ప్రభాత వార్త;** గడివేముల మండల అంగన్ వాడీ ఉద్యోగులు మరియు సూపర్ వైజర్‌లు బుధవారంనాడు పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరితా రెడ్డిని, టీడీపీ సీనియర్ నాయకు లు, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గౌరు దంపతులను అంగన్‌వాడీలు పూలమాలలు, శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. అనంతరం అంగన్‌వాడీలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అంగన్‌వాడీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మండలాధ్యక్షుడు దేశం సత్యనారాయణరెడ్డి, బిలకలగూడూరు ప్రకాష్‌రెడ్డి, కరిమద్దెల శివారెడ్డి పాల్గొన్నారు.

## తపాల జీవితబీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి - జిల్లా పోస్టల్ అధికారి



**చాగలమర్రి, జూన్ 26, ప్రభాతవార్త:** గ్రామీణ తపాల జీవిత బీమా పథకాలను ప్రతిఒక ్కరు సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని మద్దూరు గ్రామంలో పోస్టల్‌లో లభించే పథకాల పై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ తపాల జీవితబీమా 19 సంవత్సరాల నుండి 55 సంవత్సరాలలోపు పట్టభద్రులకు, ఉద్యోగస్తులకు పోస్టల్ ఇన్సురెన్స్ ఎంతగానో ఉపయోగడపతుందన్నారు. అలాగే 19 నుండి 65 సంవత్సరాలలోపు వయస్సు గలవారు సంవత్సరానికి రూ.329లు కడితే రూ.5లక్షలు, రూ.549లు కడితే రూ.10లక్షలు, రూ.750లు కడితే రూ.15లక్షలు ప్రమాదబీమా సౌకర్యం ఉందన్నారు. పోస్టల్ శాఖలో సాధారణ పొదుపు ఖాతా, 5సంవత్సరాల ఆర్డీ, 10 సంవత్సరాలోపు బాలికలకు సుకన్యసమృద్ధి యోజన ఖాతా, సీపీఎస్ ఖాతా లాంటి పథకాలను గ్రామీణులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో పోస్ట్‌మాస్టర్ మనోజ్‌కుమార్, ఆళ్లగడ్డ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రామనాథ్, పోస్టల్ సిబ ్బంది సాధిక్, భాస్కరరావు, పెద్దరాజు తదితరులు ఉన్నారు.

## మత్తుతో జీవితం అంధకారం - సీఐ



**చాగలమర్రి, జూన్ 26, ప్రభాతవార్త:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే జీవితంలో ఉన్నతమైన స్థానాలను దక్కించుకుంటారని లేకుంటే జీవితాలను అంధకారం చేసుకుంటారని ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంతు నాయక్ పేర్కొన్నారు. బుధవారం చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పాఠశాల నుండి న్యూబిల్డింగ్స్ పెద్దమకానం మీదుగా గాంధీ సెంటర్ వరకు నిర్వహించారు. అనంతరం అక్కడ మానవహారంగా ఏర ్పడి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఒకసారి బానిసలైతే జీవితాలను నాశనం చేసుకుంటారన్నారు. డ్రగ్స్ వినియోగం సమాజంలో పెద్ద సమస్యగా మారిందని యువత వాటి బారినపడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరి పై ఉందన్నారు. ఎస్‌ఐ రమణయ ్య, హెచ్‌ఎం కోటయ్య, జీఎంఎస్‌కె ప్రసన్న, పీఈటీ భారతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టి స్థలాలు కబ్జా చేస్తే కేసులు నమోదు చేయాలి-ఎమ్మెల్యే



**నందికొట్కూరు, జూన్ 26, ప్రభాతవార్త:** పట్టణంలో ఎవరైన మున్సిపాల్టి స్థలాలు కబ్జా చేస్తే కేసులు నమోదు చేయాలని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయ సూర్య మున్సిపల్ కమీషనర్ టి.సుధా కర్‌రెడ్డి ని ఆదేశించారు. మున్సిపల్ స్థలాలు కబ్జా అవుతున్నాయని ఆరోపణలు రావడంతో బుధవారం ఆకస్మిఖ తనిఖీలు చేశారు. శ్రీపాండురంగస్వామి దేవాలయం ప్రక్కన ఉన్న మున్సిపాల్టి స్థలాలను కొంత మంది ఆక్రమించడంపై ఆయన పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ కూడ మున్సిపాల్టి స్థలాలు ఆక్రమణ జరగరాదని అలాగే పట్టణ చుట్టు ప్రక్కల ఇష్టానుసారంగా వెంచర్లు వెలసాయని వాటికి అనుమతులు ఉన్నాయా లేక నిభంధనలు అతిక్రమించారా వెంటనే పరిశీలించి అక్రమ వెంచర్లలను తొలగించి తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ టి.సుధాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం..!

**ఆదోని, జూన్ 26, ప్రభాతవార్త :** డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదామని ఆదోని సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సిల్వర్ జూబ్లీ హాల్ నందు సెబ్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ వారి ఆద్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాల వలన జరిగే నష్టాల గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ తాత్కాలిక ఉపశమనం-భవిష్యత్తు అంధకారం చేసుకోకూడదని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు, దుష్ప్రభావాలు వాటిని అక్రమంగా రవాణా చేయడం వల్ల ఎదురయ్యే చట్టపరమైన చిక్కులపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు గంజాయి తీసుకునే వారిని అందులో ఉండే టెట్రాహైడ్రోకెనబినాయిడ్ అనే రసాయనం బానిసలుగా మారుస్తుందన్నారు. పిల్లలంటేనే ఉత్సాహానికి సంకేతం వారు ఎలాంటి సాహసాలకైనా వెనుకడుగు వేయరని కొత్త ప్రయోగాలను కోరుకుంటారన్నారు. ఈ క్రమంలో గంజాయి, డ్రగ్స్ వంటివి సరదాగా అలవాటై మత్తు పదార్థాలు సేవిస్తే మెదడులో డోపమైన్, సెరటోనిన్ అనే ఉత్ప్రేరకాలు విడుదలవుతాయన్నారు. వాటివల్ల ఉత్తేజంగా ఉన్నట్టు అనిపిస్తుందని అందుకే వీటిని మళ్లీ మళ్లీ కోరుకుంటారన్నారు. వీటివల్ల శారీరక, మానసిక సమస్యలు చాలా ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. శ్రద్ద, ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తుందన్నారు. గంజాయి సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు వాడకం జరుగుతున్నట్లయితే సమాచారం తెలియజేస్తే వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం విద్యార్థులకు మాదకద్రవ్యాల వ్యతిరేకంపై ప్రతిజ్ఞ చేయించి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆర్ట్స్ కళాశాల నుండి జిమ్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిఎస్పీ ధీరజ్, ప్రిన్సిపల్ మురళీమోహన్, సెబ్ సిఐ విన్నిలత, సిఐలు శ్రీధర్, తేజ మూర్తి, నిరంజన్‌రెడ్డి, మంజునాథ్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్ ఫస్టియర్ అడ్వాన్స్‌డు సప్లమెంటరీలో నారాయణ విద్యాసంస్థల ప్రతిభ



**కర్నూలు విద్య, జూన్ 26, ప్రభాతవార్త:** విద్యాశాఖ మంత్రి విడుదల చేసిన ఇంటర్ ఫస్టియర్ అడ్వాన్స్‌డు సప్లమెంటరీ ఫలితాలలో కర్నూలు నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు ఎంపిసి, బైపిసి నందు అత్యున్నత ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు కైవసం చేసుకున్నారని కర్నూలు నారాయణ విద్యాసంస్థల యాజమాన్యంప్రకటించింది. జూనిర్ బైపిపి నందు మహమ్మద్ హాసినా 437 మార్కులతో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. అంతే కాకుండా అబ్దుల్ ఉమర్ షేక్ 436 మార్కులు, మహమ్మద్ సైఫ్ 435, మహమ్మద్ నజీర్ 435చ, దీపికకు 435 మార్కులు, అఖీల 435 మార్కులు సాధించారు. అలాగే 437 మార్కులపైన ఒకరు, 436 మార్కులకు పైగా ఇద్దరు, 435 మార్కులకుపైగా 6 మంది, 430 మార్కులకు పైగా 51 మంది, 420 మార్కులకు పైగా 138 మంది 400 మార్కులకుపైగా 269 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిబ కనబరిచారు జూనియర్ బైపీసీ నందు 98 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. జూనియర్ ఎంపీసీ నందు సి మధురవాణి 467 మార్కులు, షేక్ జోహా 466, పి హరిణి 466, కె అక్షయ 466 మార్కులు, పి జశ ్వంత్ నాయకులు 466 మార్కులు, ఎం వర్షితారెడ్డి 466 మార్కులు, ఐ ఎంజెల్ వాణి ఈడెన్ 466 మార్కులు, బి స్పందన 466మార్కులు, ఎం శ్రావణి 466 మార్కులు, ఈ ప్రహాస 466 మార్కులు సాధించారు. అలాగే 467 మార్కులకు పైగా ఒకరు, 466 మార్కులకు పైగా 10 మంది విద్యార్థులు, 465 మార్కులకు పైగా 37 మంది విద్యార్థులు, 464 మార్కులకుపైగా 78 మంది, 460 మార్కులకుపైగా 208 మంది విద్యార్థులు అత్యుత ్తమప్రతిభ కనబరిచినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల డిజీఎం పి గోవర్ధన్‌రెడ్డి, డీన్‌లు అంజనేయరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కె హవీలా సామ్రాట్, వేణుగోపాల్‌రెడ్డి, జయరామిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, విజయమోహన్‌రెడ్డి, సుజాత, సాంబశివారెడ్డి, సూర్యకుమారి, కైరున్నిసా బీ, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు యువత బానిసలు కావద్దు - డిఎస్పీ శ్రీనివాసరావు



**ఆత్మకూరు జూన్26, ప్రభాతవార్త:** మాదక ద్రవ్యాలకు యువత బానిస లుగా మారీ తమ జీవితాలను సర్వ నాశనం చేసుకోవద్దని ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు, మున్సిపల్ కమీషనర్ హరిప్రసాద్, అర్బన్ సిఐ లక్ష్మినారాయణ, రూరల్ సిఐ నాగభూషన్, ఎస్‌ఈబిశాఖ సిఐ మారుతిరావు, ఎస్ఐ వెంకట నారాయణరెడ్డిలు పేర్కొన్నారు. బుదవారం పట్టణంలో అంతర్జాతీయ మాదకద్రవ్యల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిం చారు. ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గోనేందుకు మహిళ పోలీసులు, కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున్న హాజరైయారు. అనంతరం కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై గౌడ్ సెంటర్‌లో ప్రజలకు అవగాహన కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నేటి యువతరం దేశానికి ఆదర్శంగా నిలచి రేపటి పౌరులుగా తీర్చిదిద్దే విదంగా ముందుకు రావాలని తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసలుగా మారీ మాదక ద్రవ్యాలకు అలవాడు పడుతే జీవితాలనాలను సర్వనాశనం చేసుకోని ప్రాణాలు కోల్పోతున్న ఈ రోజులో యువత మేల్కోవాలని వివరించారు. మాదక ద్రవ్యాలను దూరం పెట్టి చెడు వ్యసనాలను అలవాటు పరుచుకోకుండా ఉండాలని సూచించారు. వ్యాయమం క్రీడలను అలవాటు చేసుకోని నేటి యువతరానికి ఆదర్శంగా నిలవాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈబిశాఖ ఎస్ఐ రాజశేఖర్, పోలీసు సిబ్బంది, మహిళ పోలీసులు, పాల్గోన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన అంగన్‌వాడీ యూనియన్ నాయకులు



**చాగలమర్రి, జూన్ 26, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియను ఏఐటీయుసీ రాష్ట్ర కౌన్సిల్‌మెంబర్ చంద్రకళ, ఆళ్లగడ్డ తాలుకా లీడర్లు వసుంధర దేవిలు బుధవారం ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పూలమాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరామన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తమకు అన్యాయం చేశారన్నారు. అంగన్‌వాడీ సమస్యలు వివరించడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లీడర్లు సీతామహాలక్ష్మి, సుమలత, ఇందుమతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి మోధీని కలిసిన ఎంపీ బస్తిపాటి

### -కురువ సామాజిక వర్గానికిచెందిన కండువాతో మోదీని సత్కరించిన ఎంపీ



**కర్నూలు హాస్పిటల్, జూన్ 26, ప్రభాతవార్త:** భారత ప్రధాని నరేంద్ర మోధీని కర్నూలు ఏంపీ బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. పార్లమెం టు సమావేశాల్లో భాగంగా ఢిల్లీలో వున్న నాగరాజు కేంద్రమంత్రి రాంమోహన్‌నాయుడుతో పాటు ఇతర టిడిపి నాయకులతో కలిసి ప్రధాన మంత్రి కార్యాలయంలో మోదీని కలిసి కురువ సామాజిక వర్గానికి చెందిన కండువాతో సత్కరించారు. ఈసందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర అబివృద్దితో పాటు కర్నూలు అభివృద్దికి సహాయ సహకారాలు అందించాలని ప్రధానమంత్రిని కోరానని దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## గుర్తుతెలియని దొంగలు చైన్‌స్నాచింగ్‌యత్నం

**నంద్యాల క్రైం, జూన్ 26, ప్రభాతవార్త:** నంద్యాల టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని దొంగలు ఓ మహిళపై చైన్‌స్నాచింగ్ యత్నం చేశారు. వివరాల్లోకి వెళ్లితే చైతన్య స్కూల్ వెనుక వీధిలో ఒంటరిగా వెళ్తున్న మహిళా మెడలో బంగారుగొలుసు లాగేందుకు గుర్తుతెలియని దొంగలు యత్నం చేశారు. మహిళ గట్టిగా కేకలువేయడంతో దొంగలు పరార్‌అయ్యారు. మహిళా రెండవ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో హుటాహుటిన పోలీసులు ఆ ప్రాంతానికిచేరుకొని విచారణ చేపట్టారు. నంద్యాలపట్టణం జిల్లాకావడంతో ఎక్కువశాతం రౌడీమూకల అవాసకేంద్రంగా మారింది. ఈమేరకు మహిళా ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాపు చేపట్టారు.

## హత్యాయత్నం కేసు నమోదు - నిందితులు రిమాండ్‌కు తరలింపు

**మంత్రాలయం, జూన్ 26, ప్రభాతవార్త:** మంత్రాలయం పోలిస్ స్టేషన్‌లో బుధవారం హత్యాయత్నం కేసు నమోదైనట్లు మంత్రాలయం ఎస్ఐ గోపినాథ్ విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు మండల పరిధిలోని తుంగభద్ర గ్రామానికి చెందిన మాదేవిని మంత్రాలయంలోని రాఘవేంద్రపురంకు చెందిన లేట్ గోపాల్‌కు ఇచ్చి పెద్దల సమక్షంలో ఎనిమిది సం.ల క్రితం వివాహం జరిపించారు. అయితే గోపాల్ 3సం.ల క్రితం మృతిచెందాడు. అప్పటినుండి మాదేవి తుంగభద్ర గ్రామంలోనే ఉంటోంది. అయితే మాదేవి వేరే వ్యక్తితో సన్నిహితంగా ఉన్నట్లు అనుమాన పడిన గోపాల్ బంధువులు ఈనెల 23వ తారీఖున మాదేవిని మంత్రాలయంకు పిలిపించి చింతమాను గురురాజు, లక్ష్మయ్య, రాఘవేంద్ర, రామలింగమ్మ, లక్ష్మి తదితర ఐదుమంది మాదేవి మరియు మాదేవి అన్నఅయిన వీరేష్‌పై గోశాల సమీపంలో విచక్షణా రహితంగా దాడిచేశారు. మాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి నిందితులను ఎమ్మిగనూరు కోర్టుకు తరలించినట్లు తెలిపారు. నిందితులకు జడ్జి 14 రోజులు రిమాండ్ విధించినట్లు పేర్కొన్నారు.

## శ్రీశైల మల్లన్న దర్శించుకున్న ఏమ్యేల్య్ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్26, ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంను బుదువారంనాడు శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్య్ బుడ్డా రాజాశేఖర్‌రెడ్డి శ్రీశైల మల్లన్న దర్శనార్ధమై ఆలయం వద్దకు చేరుకున్నారు. వారికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఏఈఓ హరిదాసు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో అధికారులు శ్రీస్వామివారి శేషవస్త్రములతో ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

### :-రూ.లక్ష ఆస్థినష్టం

### :-రైతును ఆదుకోవాలంటున్న గ్రామస్తులు

**కాచాపురం(మంత్రాలయం), జూన్ 26, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని కాచాపురం గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో గడ్డివాము దగ్ధమైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు గ్రామానికి చెందిన పల్లె వీరనాగరాజు అనేరైతు తమపశువులకు పశుగ్రాసం నిమిత్తం గ్రామ సమీపంలో గడ్డివాము వేశాడు. అయితే ఏమి జరిగిందో తెలియదు ప్రమాదశాత్తు గడ్డివాములో నుండి మంటలు చెలయి. స్థానికులు గమనించి మంటలను ఆర్పడానికి ప్రయత్నం చేశారు. అప్పటికే ఎమ్మిగనూరులో ఉన్న అగ్నిమాపక సిబ్బందికి సమాచారం




చేరవేశారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరేలోపు రైతుకు జరగాలి ్సన నష్టం జరిగిపోయింది. ఈ అగ్నిప్రమాదంలో రైతుకు సుమారు రూ.లక్ష విలువచేసే పశుగ్రాసం కాలి బూడిదయ్యింది. పశుగ్రాసం కాలిపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.